
# భారతీయులం

ఎన్. ఆర్. చాగంటి

రాజధానిలో ఎప్పుడు అధికారుల సమావేశం జరిగినా సమావేశానంతరం అధికారులంతా తురగాడ సోంబాబు ఉన్న లాడ్జికి వెళ్ళి అతనితో బాటు మందు సేవిస్తూ అతని మాటలు వింటారు. అది పదేళ్ళుగా అందరికీ అలవాటు. ఎప్పటిలాగే ఆ రోజు సాయంత్రం తురగాడ సోంబాబున్న లాడ్జికి వెళ్ళి అతని గదిలో అతనితోబాటు గ్లాసులో మందు నింపుకుని చీర్స్ కొట్టాడు సత్యం. మొదటి రౌండ్ పూర్తయ్యింది.




"ఏమిటో గురూ! తెలుగువారి ముద్దుబిడ్డ ప్రధానిగా ఐదేళ్ళపాటు దేశాన్ని అద్వితీయంగా పరిపాలించి పదవి నుండి దిగిపోవడం తల్చుకుంటే బాధగా ఉంది," రెండో రౌండ్ గ్లాసు నింపుకుంటూ అన్నాడు సత్యం.

"కాని నాకు మాత్రం సంతోషంగా ఉంది. ఎందుకో తెలుసా? ఆయన తరువాత మన ప్రధాని కూడా ఒకప్పటి మన తెలుగువాడే కనుక," సత్యానికి ఆశ్చర్యం కలిగేలా అన్నాడు తురగాడ సోంబాబు.

"ఎవర్ని గురించి గురూ నువ్వనేది?" అన్నాడు సత్యం.

"వాజపేయాజుల సోమయాజిగారి మనవడి గురించి," మందు సిప్ చేస్తూ అన్నాడు సోంబాబు.

"ఆయనెవరు గురూ?" ప్రశ్నించాడు సత్యం.

"విజయవాడలో వాజపేయాజుల సోమయాజిగారని ఓ వేదపండితుడుండేవాడు. ఆయన పాండిత్యానికి ముగ్ధుడై గ్వాలియర్ మహారాజుగారు ఆయన్ని రమ్మని ఆహ్వానించారు. ఆయన భార్యాబిడ్డలతో గ్వాలియర్ వెళ్ళి అక్కడ స్థిరపడిపోయారు. ఆయన మనవడే నేటి మన ప్రధాని," వివరించాడు తురగాడ సోంబాబు.

"నువ్వు చెప్పింది నిజమేనంటావా?" ప్రశ్నార్థకంగా చూశాడు సత్యం.

కొద్దిగా చిరాకుపడ్డాడు తురగాడ సోంబాబు.

"అదిగో అదే మన తెలుగువాళ్ళ దగ్గరున్న జబ్బు. మనవాళ్ళ గొప్పతనం మనం గుర్తించం. అందుకే మన తెలుగువాళ్ళు దూర ప్రాంతాలకు వెళ్ళి గొప్పవాళ్లవుతున్నారు," అన్నాడు తురగాడ సోంబాబు.

తురగాడ సోంబాబు చెప్పేదాంట్లో నిజం ఎంత ఉందో ఎవరికీ తెలియదుగానీ, ఆ చెప్పే నిధానం చూస్తే అతని మాటలు వినాలని ఆసక్తి కలుగుతుంది. అందుకే సత్యం అతని మాటల్ని వింటుండిపోయాడు.

ఇంతలో బేరర్ వచ్చి సప్లయ్ చేసిన వాటికి బిల్లుల మీద సోంబాబు చేత సంతకం చేయించుకుని వెళ్ళిపోయాడు.

"ఆ పెన్ను ఎక్కడిది గురూ! ఇంపోర్టెడ్ పెన్నులా ఉంది," అన్నాడు సత్యం.

"అవును గురూ! మొన్నామధ్య మా మామయ్య ముంబాయి వెళ్ళినప్పుడు టాటాగారిచ్చారు. నీకో విషయం తెలుసా? మా మామయ్య ముంబైలో తాజ్‌మహల్ హోటల్లో దిగాడు. సాటి తెలుగువాడని తెలిసి టాటాగారు మా మామయ్యకి అఖండ సన్మానం చేశాట్ట," అన్నాడు తురగాడ సోంబాబు.

"ఏమిటి? టాటా తెలుగువాడా?" ఆశ్చర్యంగా అన్నాడు సత్యం.

"ఓర్నీ తస్సాదియ్యా! ఇంత చదువుకున్నవాడివి ఆ మాత్రం తెలీదూ? జెమ్ సేత్ టాటా పదహారణాల తెలుగువాడు. ఆయన అసలు పేరు జిమ్మిశెట్టి తాతయ్య. వ్యాపార రీత్యా ఉత్తర హిందూస్థానం వెళ్ళాక అక్కడి ప్రజలు ఆయన పేరు సరిగ్గా పలకలేక జేమ్ సేత్ టాటా అని పిలవనారంభించారు," వివరించాడు తురగాడ సోంబాబు.

మూడవ రౌండ్ మందు పోసుకునేలోగా నోరి పట్టాభి గదిలోకి అడుగుపెట్టాడు.

"రావయ్యా నోరి పట్టాభీ! ఇప్పుడే నీ గురించి చెప్పబోతున్నాను. ఇంతలో నువ్వొచ్చావు. నీకు నూరేళ్ళ ఆయుష్షు. ఐనా మీ ముత్తాత మోతీలాల్ నెహ్రూగారి దగ్గర్నుంచి మీ వంశంలో అంతా దీర్ఘాయుష్కులేగా?" అన్నాడు తురగాడ సోంబాబు.

ఒక నిమిషం ఏం మాట్లాడాలో తెలియక ఆశ్చర్యంగా చూశాడు సత్యం.

"ఏమిటి గురూ! మన నోరి పట్టాభికీ మోతీలాల్ నెహ్రూకి సంబంధం ఎలా ఏర్పడింది?" అన్నాడు సత్యం.

"అసలు మోతీలాల్ నెహ్రూ ఎవరనుకున్నావు? మన తెలుగువాడు. ఆయన అసలు పేరు మోతేలాలయ్య. నోరివారికి చాలాకాలం పిల్లలు లేక మోతేలాలయ్యని దత్తత చేసుకున్నారు. కానీదత్తత సమయంలో లాలయ్య తాతగారు "మోతేవారంటే పెద్దవంశస్థులనీ, వాళ్ళ ఇంటిపేరు మార్చకూడదనీ షరతు విధించారు. దాంతో నోరి అనే ఇంటి పేరు మోతేలాలయ్య పేరు చివర్న చేర్చారు. మోతీలాలయ్య నోరి కాశ్మీరు వెళ్ళి స్థిరపడ్డాక ఆయన పేరు మోతేలాల్ నెహ్రూగా మారింది. ఆయన ముని మనవడే మన నోరి పట్టాభి," వివరించాడు తురగాడ సోంబాబు.

సత్యం ఏదో చెప్పబోయేలోగా అనసూరయ్య లోపలికొచ్చాడు. గ్లాసులో మందు నింపుకుని తురగాడ సోంబాబు మాటల్ని వింటూ కూచున్నాడు.

"ఏమిటి గురూ విశేషాలు?" మందు సిప్ చేస్తూ అన్నాడు అనసూరయ్య.

"నువ్వు ముంబైలో వారం రోజులు ట్రైనింగ్‌కి వెళ్తున్నావటగా?" అనసూరయ్య నడిగాడు తురగాడ సోంబాబు.

"అవును గురూ"

"ఐతే తప్పకుండా బీరల గంగాధర్‌గార్ని కలిసిరా. ఆయన సంతోషిస్తాడు. సాటి తెలుగు వాళ్ళంటే ఆయనకి మహా ప్రేమ" అన్నాడు తురగాడ సోంబాబు.

"ఆయనెవరు గురూ?" అన్నాడు అనసూరయ్య, మిగిలిన ఇద్దరూ సోంబాబు సమాధానం కోసం ఆసక్తిగా ఎదురు చూశారు.

"మనం బీరల గంగాధర్ అని పిలుచుకునే వ్యక్తి ఎవరో కాదు ఆయన్ని ముంబైలో గంగాధర్ బిర్లా అని పిలుస్తారు. ఆయన మనవడే ప్రస్తుత జి.డి. బిర్లా. ఆయన్ని గురించి సరిగా తెలియనివాళ్ళు ఆయన్ని రకరకాల పేర్లతో పిలుస్తారు," అందరూ నవ్వేలా అన్నాడు తురగాడ సోంబాబు.

"అంటే బిర్లా కూడా తెలుగువాడేనా?" అన్నాడు సత్యం.

"ఖచ్చితమైన తెలుగువాడు. కాస్తో కూస్తో మాకు బంధువు," అన్నాడు తురగాడ సోంబాబు.

ఇంతలో షేక్ జమాలుద్దీన్ బాజాన్, సాయికిరణ్, పూజారి, జనార్దన్, ఠాకూర్, బాలక్రిష్ణ మెహతా, సచివాలయ్ వెంకయ్య ఆ గదిలోకి అడుగుపెట్టారు. వాళ్ళని చూడ్డంతోటే తురగాడ సోంబాబుకి ఆనందం అవధులు దాటింది.

"హాయ్! మా గురువులంతా కట్టకట్టుకుని వచ్చేశారు.

గురు బాజాన్ గురుస్సాయి

గురు దేవో జనార్దన

గురు సాక్షాత్ బాలక్రిష్ణ

## మెదడుకు మేత - 11

**మీ** జి.కె. పవర్ ఎంత ఉందో పరీక్షించి చూసుకోండి. ఈ క్రింద ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు క్రింది కూపన్‌లో వ్రాసి *'మెదడుకు మేత', ఎడిటర్, ప్రియదత్త,* ***ఆంధ్ర ప్రభ ప్రైవేట్ లిమిటెడ్, 103/1, లజ్ చర్చిరోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004*** చిరునామాకు ఈ పత్రిక విడుదలైన 10 రోజుల్లోగా అందేలా పంపండి.

మా వద్ద గల కీ సొల్యూషన్స్‌తో సరిపడే ఆల్ కరెక్ట్‌గా రాసిన ఐదుగురు విజేతలకు ఒక్కొక్కరికి మూడు నెలల పాటు ప్రియదత్త వారపత్రికను పోస్టు ద్వారా ఉచితంగా పంపిస్తాము. విజేతలు ఐదుగురికన్నా ఎక్కువ మంది ఉంటే, లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది.

మీ సమాధానాలు క్రింద ఇచ్చిన కూపన్‌లో మాత్రమే పూర్తి చేసి, మీ చిరునామా వివరాలు నింపి, కవరులో పెట్టి మాకు పంపించాలి.

**1. విశ్వమత సమ్మేళనం వివేకానందస్వామి పాల్గొన్న ప్రపంచంలోని ఏ నగరంలో? ఎప్పుడు జరిగింది?**

**2. 1940లో జర్మనీ బ్రిటన్‌పై దాడి చేసిన తీరును ఏ పేరున పిలిచారు?**

**3. వరాహమిహురుని ఏ పుస్తకంలో 'వాస్తు శాస్త్ర సూత్రాలు' పేర్కొనబడ్డాయి?**

**4. ప్రముఖ సంగీత విద్వాంసుడు బిస్మిల్లాఖాన్ ఏ 'ఘరానా' సంగీత శాఖకు చెందిన వ్యక్తి?**

**5. క్రికెట్ పోటీల్లో అయిదు ద్విశత సెంచరీలు సాధించిన భారతీయ క్రికెటర్ ఎవరు?**

*14-04-04 సంచిక మెదడుకు మేత-9 సమాధానాలు,* 1. సి.ఆర్. దాస్, 2. దిలీప్‌కుమార్‌రాయ్ 3. నవాంగ్‌గోంబు 4. షణ్ముగమ్ చెట్టి 5. కరాచీ

ఒక తప్పుతో సమాధానాలు రాసినవారు ఎ. సువత్సలాదేవి, హైదరాబాద్. వీరికి ప్రియదత్త 3 నెలల పాటు పంపబడును.

– ఎడిటర్

## మెదడుకు మేత - 11 కూపన్

**సమాధానాలు**

1. ...........................................................................
2. ...........................................................................
3. ...........................................................................
4. ...........................................................................
5. ...........................................................................

పేరు : ...........................................................................

చిరునామా : ...........................................................................

...........................................................................

........................................... పిన్‌కోడ్ : ..............................

తస్మై శ్రీ వెంకై నమః" అని ఆశుకవిత్వం చదివాడు సోంబాబు.

"వాహ్వా ఏం చెప్పావు గురూ!" అంటూ అందరూ ఆశీనులై గ్లాసుల్లో మందు నింపుకున్నారు.

మందు సేవ పూర్తయ్యాక అందరూ ఇళ్ళకి వెళ్ళాడానికి లేచారు.

"గురూ! రేపు నువ్వు సిటీలో ఉంటున్నావా?" తురగాడ సోంబాబుని అడిగాడు వెంకయ్య.

"తువుల్డమల్తే ఉల్తాలు" ముద్దగావచ్చింది తురగాడ సోంబాబు మాట.

"నువ్వుండి తీరాలి. ఎందుకంటే మన షేక్ బాజాన్ రేపు మంచి పార్టీ ఇస్తున్నాడు. ఎందుకో ఇప్పుడు చెప్పను, రేపే చెప్తాను," అని వెంకయ్య బయటికి అడుగులు వేశాడు. అతనితోబాటు ఒక్కరొక్కరే బయటికి నడిచారు.

ఆ తరువాత రోజు సాయంత్రం మందు భాయిలందరూ తురగాడ సోంబాబు గది కొచ్చారు. పెద్ద సూట్‌కేసు లోంచి సరుకు బయటికి తీసి, అన్ని ఏర్పాట్లు చేసి ఎవరి గ్లాసు వారు తీసుకుని చీర్స్ కొట్టారు.

"ఇంతకీ విషయం చెప్పనే లేదు," అన్నాడు తురగాడ సోంబాబు.

"అందరూ వినండి. మన షేక్ జమాలుద్దీన్ బాజాన్ 'తెలుగు రైటర్స్ ఇన్ ఇంగ్లీష్' అనే విషయంపై పరిశోధన చేసి డాక్టరేట్ కొట్టేశాడు. అది మన డిపార్ట్‌మెంటుకే గర్వకారణం," ప్రకటించాడు వెంకయ్య.

"హేయ్ కంగ్రాట్స్ గురూ!" అని అందరూ బాజాన్‌కి షేక్ హ్యాండిచ్చారు. మళ్ళీ ఆశీనులై మందు సేవ ప్రారంభించారు.

"గురూ! షేక్ బాజాన్‌కి డాక్టరేట్ రావడం మీకు ఆశ్చర్యంగా ఉందా? మరొకడెవరికైనా వస్తే ఆశ్చర్యపడాలి. షేక్స్పియర్ వంశంలో పుట్టిన షేక్ బాజాన్‌కి ఇంగ్లీషులో డాక్టరేట్ వస్తే ఆశ్చర్యమేమిటి గురూ!" తన సహజ ధోరణిలో అన్నాడు తురగాడ సోంబాబు.

అందరూ పగలబడి నవ్వారు.

"ఏమిటి గురూ నువ్వనేది? షేక్స్పియర్ కూడా తెలుగువాడేనా? లేక మన షేక్ బాజాన్ ఇంగ్లీషువాడా?" అన్నాడు జనార్ధన్.

అందరూ తురగాడ సోంబాబు సమాధానం కోసం ఆసక్తిగా కళ్ళప్పజెప్పి చూశారు.

"షేక్స్పియర్‌ది గుంటూరు. అతన్ని ఇంట్లో ముద్దుగా వలీమియా అని పిలిచేవారు. అతని అసలు పేరు షేక్ పీర్ సాహెబ్. వలీమియా షేక్ పీర్ అనే పేరు ఇంగ్లండు వెళ్ళి స్థిరపడ్డాక విలియం షేక్స్పియర్‌గా మారింది. ఆ వంశంలో పుట్టినందువల్లనే మన షేక్ బాజాన్‌కి ఆంగ్లంలో అంతటి పాండిత్యం వచ్చింది," అన్నాడు తురగాడ సోంబాబు.

పది నిమిషాలు గడిచాయి. పక్క గదిలోంచి పెద్దపెద్ద అరుపులు వినిపించాయి. తురగాడ గదిలోని వారంతా హుటాహుటిన పరుగెత్తి ఆ గదిలోకి వెళ్ళారు.

ఆయన పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది.

"హార్ట్ ఎటాకేమో గురూ! త్వరగా టాక్సీ తీసుకురండి," అన్నాడు వెంకయ్య.

సాయికిరణ్, జనార్ధన్ వెళ్ళి టాక్సీ తీసుకొచ్చారు. అందరూ సాయం పట్టి ఆయన్ని అసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించారు. అలసిపోయి ఉండడంతో తన జేబులో ప్రాణావసరానికై దాచుకున్న హాఫ్ బాటిల్ విస్కీని ఒక్క గుటకలో మింగేసి అందరితోబాటు హాల్లో కూచున్నాడు తురగాడ సోంబాబు.

రాత్రి మూడు గంటలు దాటింది. ఇంటెన్సివ్ కోరనరీ కేర్ యూనిట్ లోంచి బయటికి వచ్చాడు కార్డియాలజిస్ట్, ఆత్రంగా అందరూ ఆయన్ని సమీపించారు.

"కంగారుపడనవసరం లేదు. సమయానికి తీసుకొచ్చారు. అందుకే గండం గట్టెక్కింది. మరో రెండు గంటల్లో స్పృహ వస్తుంది. అప్పుడు మీరు మాట్లాడవచ్చు," అని వెళ్ళిపోయాడు కార్డియాలజిస్ట్.

మరో రెండు గంటల తరువాత అందరూ లోపలికెళ్ళారు. ఆయన మెల్లగా కళ్ళు తెరిచి కృతజ్ఞతగా అందరికీ నమస్కారం పెట్టాడు.

"ఏమిటి సార్! ఎలా ఉంది?" అన్నాడు వెంకయ్య.

"ఇప్పుడు బాగానే ఉండినది. సమ్యాన్కి మీరు రాకుంటే నాది గతి ఏమ్టి కావలె!" వచ్చీరాని తెలుగులో అన్నాడాయన.

"మీదే వూరు సార్?" అన్నాడు అనసూరయ్య.

"సార్ మాది మహారాష్ట్రలోని షోలాపూర్. మాది ఘర్‌గా పేరు తార్‌గడ్. మాది పూర్వీకులు ఆంధ్రాలో తాడేపల్లి వద్ద స్థిరపడ్తిరి. మాది ఘర్‌కా పేరు తురగాడ అని మార్చుకొంటిరి. నేను మాది పూర్వీకులను చూడవస్థి. ఇంతలో ఇట్లాయె," వివరించాడా పెద్దమనిషి.

అందరూ తురగాడ సోంబాబు వైపు ఆశ్చర్యంగా చూశారు.

"ఏరా తురగాడ సోంబాబు! ఐయామ్ సారీ, సోంబాబు తార్ఘడ్! ఎప్పుడూ తెలుగు వాళ్ళ గొప్పలు చాటేవాడివి. దేశంలోని మహానుభావులందరూ తెలుగువాళ్ళేనని కట్టుకథలు చెప్పేవాడివి. నువ్వసలు తెలుగువాడివే కాదుట కదా? మరిప్పుడేమంటావు?" అన్నాడు వెంకయ్య.

ఒక నిమిషంపాటు నిర్ఘాంతబోయి ఏం మాట్లాడాలో తెలియలేదు సోంబాబు తార్ఘడ్‌కి. అతని మత్తు పూర్తిగా దిగిపోయింది.

"నిజమే! నేను తెలుగువాణ్ణి కాను. నష్టమేమిటి? మనమంతా భారతీయులం. కాదంటావా?" అన్నాడు మత్తు దిగిన తురగాడ సోంబాబు. ❋

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం - 13

మేము ప్రారంభించిన వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన (14-04-2004 సంచిక) వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేయడమైనది.



"అబ్బాయికి అర్థం కాలేదంట పాఠం
అమ్మాయితో మాట్లాడటానికి ఇది భలే వాటం"

**పంపినవారు**

**ఎన్. కుమారస్వామి, చిత్తూరు.**

వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము. - ఎడిటర్